
మనం
కడప | అన్నమయ్య



టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగినటువంటి మండల, పట్టణ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా శిక్షణ పొందిన నాయకులతో ముచ్చటించి వారితో కలిసి ఫోటో లు దిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటి, విద్యా శాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ బాబు గారితో రాజంపేట టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి అడపాల శ్రీనివాసులు





## పింఛన్లు పంపిణీ చేసిన నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్‌రాజు



సిద్దవటం మనం న్యూస్ జనవరి 31
పేదల ముఖంలో చిరునవ్వు చూడాలని,ఆర్థిక ఇబ్బందులను గట్టెక్కించాలనే ఉద్దేశంతో,సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నట్లు తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. శనివారం నాడు సిద్ధవటం మండలం మూలపల్లె గ్రామం నందు పర్యటిస్తూ ప్రభుత్వ అధికారులు మరియు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులతో కలిసి పేదల సేవలో - ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై లబ్ధిదారులకు చమర్తి జగన్ మోహన్ రాజు పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ వితంతు, వృద్ధాప్య, దివ్యాంగులకు ఆర్థిక భరోసా ఉండేలా పింఛన్లు పెంచినట్లు, ఆ మొత్తాన్ని సకాలంలో వారికి అందించి,ముఖ్యమంత్రి చంద్రబాబు తన మాట నిలబెట్టుకున్నారని చమర్తి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, సిద్ధవటం తెలుగుదేశంపార్టీ మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## రాజంపేటలో అంబటి రాంబాబు దిష్టిబొమ్మ దహనం





రాజంపేట జనవరి 31(మనం న్యూస్)
ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పై సభ్యసమాజం తలదించుకునే విధంగా వైసీపీ మార్క్ మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా శనివారం సాయంత్రం నియోజకవర్గ ఇంచార్జ్ జగన్మోహనరాజు ఆధ్వర్యం లో పాత బస్టాండ్ సర్కిల్లో టిడిపి పట్టణ అధ్య క్షుడు దగ్గుపాటి సుబ్రమణ్యం నాయుడు, టిడిపి మండల అధ్యక్షుడు మేడికొండ రవి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం అంబటి రాంబాబు దిష్టిబొమ్మను దగ్ధం చేసి, వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అంబటి రాంబాబును అరెస్టు చేయాలని రాజంపేట పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జునకు కంప్లయింట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారం కోల్పోయిన ఫ్రస్ట్రేషన్‌లో వైకాపా నాయకులు పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. 40 ఏళ్ల పైన రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబునాయుడుని విమర్శించే స్థాయి అంబటి రాంబాబుకు లేదని హితవు పలికారు. నోరు అదుపులో పెట్టుకోకపోతే ప్రజలే తగిన రీతిలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు.



## అంబటి రాంబాబు అహంకారపూరిత వ్యాఖ్యలపై, అసభ్యకర బూతులపై కఠినంగా చర్యలు తీసుకోవాలి


**రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాస రాజు**

రాజంపేట మనం న్యూస్ జనవరి 31
మీరు చేసిన తప్పులు ప్రజలకు వివరించేలా ఫ్లెక్సీలు వేయిస్తే రౌడీయిజంతో వాటిని తొలగించే ప్రయత్నం చేస్తారా? మీరు చేసేది తప్పు అని అడ్డుకుంటే సాక్ష్యాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారి మీద సభ్య సమాజం తలదించుకునేలా వ్యాఖ్యలు చేస్తారా? అంబటి చేసినవి విమర్శలుకాదు, ఇది తప్పు చేసిన మమ్మల్ని ఏమీ చేయలేరు అనే అహంకారంతో వాగిన చిల్లర వాగుడు...అంబటి రాంబాబు ను తక్షణమే అరెస్ట్ చేయాలి

## ఎన్టీఆర్ భోరోసా పెన్షన్ ముందస్తు పంపిణీ



వీరబల్లి మనం న్యూస్ జనవరి 31
రాజంపేటలో తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ చమర్తి జగన్ రాజు ఆదేశాల మేరకు వీరబల్లి మండలంలో భోరోసా చీ= పెన్షన్ కార్యక్రమం జోరుగా నిర్వహించబడింది. వీరబల్లి మండల టిడిపి అధ్యక్షుడు భాను గోపాల్ సారథ్యంలో, మొదటి వార్డ్ సభ్యుడు కొండూరు రవిరాజు ఈ కార్యక్రమాన్ని కొవలించారు. వీరబల్లి మండలం, ఓదివేడు పంచాయతీకి చెందిన కావలి, కుమ్మర పల్లెల్లో వృద్ధులు, అవ్వతాతలకు ఒకరోజు ముందే పెన్షన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో జ్యోతీశ్వర రాజు, తులసి, సచివాల సిబ్బంది, గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చినట్టుగా పింఛన్లలో ఒకేసారి రూ.1000 పెంపు, దివ్యాంగులకు రూ.3000 పెంపు అందించబడిందని వివరించారు. దేశంలోనే అత్యధిక పెన్షన్ అందించే ఘనత కూటమి ప్రభుత్వానిది అని, ప్రజలు గుర్తు పెట్టుకోవాలని అధికారులు అభ్యర్థించారు.



## ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

**- సుగవాసి ప్రసాద్ బాబు హెచ్చరిక -**





రాయచోటి, మనం న్యూస్ జనవరి 31,
అన్నమయ్య జిల్లా.
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిపై మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన అసభ్యకర వ్యాఖ్యలను నిరసిస్తూ శనివారం సాయంత్రం రాయచోటిలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు నేతృత్వంలో పార్టీ శ్రేణులు అంబటి రాంబాబు దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సుగవాసి ప్రసాద్‌బాబు మాట్లాడుతూ అధికారం కోల్పోయిన ఫ్రస్ట్రేషన్‌లో వైకాపా నాయకులు పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. 40 ఏళ్ల పైన రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబు నాయుడుని విమర్శించే స్థాయి అంబటి రాంబాబుకు లేదని హితవు పలికారు. నోరు అదుపులో పెట్టుకోకపోతే ప్రజలే తగిన రీతిలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు. అనంతరం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటా నికి సుగవాసి ప్రసాద్‌బాబు మరియు కార్యకర్తలు కలిసి పాలభిషేకం చేశారు. రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న నాయకుడికి తామంతా అండగా ఉంటామని ఈ సందర్భంగా చాటి చెప్పారు.

ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.


## అంబటి రాంబాబు బహిరంగ క్షమాపణ చెప్పాలి

**-వైసీపీ నేత అంబటి రాంబాబు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన చిట్వేలి మండల టిడిపి నాయకులు రాజుకుంట నరసింహ**

చిట్వేలి మనం న్యూస్ ప్రతినిధి జనవరి 31: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై వైసిపి నేత అంబటి రాంబాబు చేసిన అనుచిత వాఖ్యలను తీవ్రంగా ఖండించిన చిట్వేలి మండల టిడిపి యువ నాయకులు, సర్పంచ్ రాజుకుంట నరసింహ. ఈ సందర్భంగా రాజుకుంట నరసింహ శనివారం మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి వైసిపి నేత అంబటి రాంబాబు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన అన్నారు. 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన వ్యక్తి ప్రపంచ దేశాల్లో తెలుగువారికి గుర్తింపు తీసుకు వచ్చిన వ్యక్తి దేశ రాజకీయాలను శాసించగల వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని వారు అన్నారు. అలాగే ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ దేశంలో ఆంధ్ర రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో నిలిపేందుకు అలుపెరుగని కృషి చేస్తున్న వ్యక్తిని వైసీపీ నేత అంబటి రాంబాబు దూషించడం, అనుచిత వ్యాఖ్యలు చేయడం సరి కాదని తెలుగు రాష్ట్రాల ప్రజలకు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి అంబటి రాంబాబు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా టిడిపి మండల నాయకులు, రాజుకుంట నరసింహ డిమాండ్ చేశారు.



# ముక్కవారిపల్లిలో ముందస్తుగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ



ఓబులవారిపల్లి జనవరి 31 మనం న్యూస్: ఓబులువారిపల్లి మండలం ముక్కవారిపల్లి పంచాయతీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఆదివారం సందడిగా సాగింది. నియోజకవర్గ వ్యాప్తంగా పింఛన్ల పంపిణీకి సర్వం సిద్ధం చేయగా, ముక్కవారిపల్లిలో ఒక రోజు ముందుగానే లబ్ధిదారులకు నగదును అందజేశారు. రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్, కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు పింఛన్ సొమ్మును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రూపానంద రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, వృద్ధులు, దివ్యాంగులు, వితంతువుల కష్టాలను తీర్చడమే లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో పింఛన్ అందేలా క్షేత్రస్థాయిలో యంత్రాంగం నిరంతరం శ్రమిస్తోందని పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఒక లబ్ధిదారుడికి ప్రత్యేక చొరవతో మూడు నెలల పింఛన్ నగదును ఒకేసారి మంజూరు చేయించి అందజేశారు. ప్రభుత్వం నుంచి అందిన ఈ ఆకస్మిక సాయంతో లబ్ధిదారుడు హర్షం వ్యక్తం చేయగా, గడప గడపకు పింఛన్ అందిస్తున్న తీరుపై స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బత్తెన వేణుగోపాల్ రెడ్డి పిడిఓ శివప్రసాద్, వీఆర్వో హరిబాబు, సుబ్రహ్మణ్యం కూటమికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## అంబటిని తక్షణమే అరెస్ట్ చేయాలి: రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య



ఒంటిమిట్ట జనవరి 31(మనం న్యూస్) మాజీమంత్రి అంబటి రాంబాబు, రాష్ట్ర ముఖ్యమంత్రిని నీచంగా తిట్టడమే కాకుండా సభ్య సమాజం అసహ్యించుకొనే విధంగా మాతృమూర్తిని సైతం అసభ్య పదజాలంతో దూషించడం వైసిపి క్రిమినల్ మార్కు రాజకీయానికి ఒక పరాకాష్టైన సంఘటన. తక్షణం అంబటి రాంబాబును అరెస్ట్ చేయాలని రాజంపేట నియోజవర్గం ఒంటిమిట్ట మండలం తెలుగుదేశం సీనియర్ నాయకుడు రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య విజ్ఞప్తి చేశారు .కల్తీ నెయ్యి వ్యవహారంలో గత వైయస్సార్ ప్రభుత్వ తప్పిదాన్ని సిట్ నివేదించడంతో హిం దూ సమాజం మొత్తం వైఎస్ఆర్ పార్టీ అవినీతి వ్యవహారాన్ని తీవ్రంగా ఖండించడంతో దిక్కుతోచని వైఎస్ఆర్ పార్టీ ఆంబోతు అంబటి లాంటి వారిని రంగం లోకి దించి ప్రజల్లో శాంతిభద్రతల పరిస్థితి ఏర్పడే విధంగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం ఆ పార్టీ దుర్మార్గపు రాజకీయానికి ఒక మచ్చుతునక. 2019 నుంచి 24 వరకు 63 లక్షల కేజీల కల్తీ నెయ్యి తో 20 కోట్ల లడ్డూలు తయారుచేసి వెంకటేశ్వర స్వామి వారి భక్తులకు తీరని అపచారం చేయడం దుర్మార్గం. తద్వారా 250 కోట్లు లబ్ది పొంది ఈరోజు సిట్ వేదికలో కల్తీ జరిగినట్టు ఎలాంటి ఆధారాలు లేవని వైయస్సార్ పార్టీ పేటీఎం బ్యాచ్ మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేయడం వారి నీచాతి నీచమైన రాజకీయానికి ఒక నిదర్శనం. అంతేకాకుండా ఇటీవల వైఎస్ఆర్ పార్టీ మాజీ పార్లమెంట్ సభ్యుడు విజయ్ సాయి రెడ్డి మద్యం వ్యవహారంలో అంతిమ లబ్దిదారుడు ఎవరనే విషయంలో సిట్ ముందు కీలక సమాచారాన్ని బహిర్గతం చేసినట్లు వార్తలు రావడంతో వైఎస్ఆర్ పార్టీ ఒక వ్యూహం ప్రకారం రాష్ట్రంలో మాజీ మంత్రులను ఆ పార్టీ నాయకులను రెచ్చగొట్టి శాంతి భద్రతల పరిస్థితులు తలెత్తే విధంగా ఆ పార్టీ వ్యవహరిస్తోంది. చేసిన తప్పుల నుంచి ప్రజలను మభ్యపరచాలని చూడడం వైఎస్ఆర్ పార్టీ దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతోందని కొమర వెంకట నరసయ్య విమర్శించారు. తక్షణం రెచ్చగొట్టే నాయకులను అదుపులోకి తీసుకొని ఈ ప్రభుత్వంపై పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు పై ప్రజలు విశ్వాసం కోల్పోకుండా కఠిన చర్యలు తీసుకోవాలని పార్టీ అధిష్టానానికి వెంకట నరసయ్య విజ్ఞప్తి చేశారు.

## అంబటి రాంబాబు వ్యాఖ్యలు వైసీపీ దిగజారుడు రాజకీయానికి పరాకాష్ట..మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రాయచోటి, మనం న్యూస్, జనవరి 31, అన్నమయ్యజిల్లా.

సీఎం నారా చంద్రబాబు నాయుడుపై వైసీపీ నేత అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు నీచమైన, దిగజారుడు రాజకీయ సంస్కృతికి నిదర్శనమని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఎన్నికల్లో ప్రజలు 11 కి పరిమితం చేసి అధికారాన్ని దూరం చేసిన తర్వాత కూడా అంబటి రాంబాబు మానసిక స్థితి సరిగా లేకుండా మాట్లాడుతున్నారు . అధికారం కోల్పోయిన అసహనంతో ఎక్కడపడితే అక్కడ గొడవలు పెట్టుకోవడం, నోటికి వచ్చినట్లు మాట్లాడటం వైసీపీ నేతలకు అలవాటుగా మారింది.

గతంలో పోలీసులపై అంబోతులా దూకి, ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానించిన చరిత్ర కలిగిన వ్యక్తి అంబటి రాంబాబు.



అటువంటి వ్యక్తి నేడు నీతులు చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. వ్యక్తిగత దూషణలే రాజకీయమని భావించడం, బజారు భాషతో ప్రజాజీవితాన్ని కలుషితం చేయడం వైసీపీ రాజకీయ సంస్కృతికి నిదర్శనం. ప్రజలు తిప్పికొట్టినా బుద్ధి రాకపోవడం, ఓటమి నుంచి గుణపాఠం నేర్చుకోలేకపోవడం వైసీపీ నాయకత్వ వైఫల్యం.

సీఎం చంద్రబాబు నాయుడిపై విమర్శల పేరుతో వ్యక్తిగత దాడులు చేయడం అంబటి రాంబాబు దిగజారుడు స్థాయిని మరోసారి బయటపెట్టింది. ప్రజలు నమ్మిన నాయకత్వాన్ని అబద్ధాలు, దూషణలతో దెబ్బతీయాలని ప్రయత్నించడం వైసీపీ నేతల పరిపాటే. ప్రజాస్వామ్యంలో బాధ్యతాయుతంగా మాట్లాడాల్సిన అవసరం వైసీపీ నేతలకు ఉండదని రుజువైంది. ఇటువంటి వ్యాఖ్యలను సహించేది లేదు, రాంబాబు క్షమాపణలు చెప్పాలి.



## పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం

### వీరబల్లి టిడిపి మండల అధ్యక్షుడు బానుగోపాలరాజు

వీరబల్లి ,మనం న్యూస్, జనవరి 31, కడప జిల్లా. మండలంలోని సంఘం వాండ్లపల్లి గ్రామంలోని రాగిమానిదిన్నెపల్లె, వీరబల్లి పంచాయతీలోని ఈడేగపల్లి, పల్లి,దిగివరాచపల్లి పంచాయతీ లోని దిగువ రాచపల్ల, పెద్దమాదిగ పల్లి లో శనివారం టిడిపి మండల అధ్యక్షుడు భానుగోపాల్ రాజు ఆధ్వర్యంలో ఎంపీడీవో జవహర్ బాబు,టిడిపి సీనియర్ నాయకులు రెడ్డెప్పరెడ్డి, సురేంద్ర రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, ప్రసాద్ రాజు లు కలిసి పింఛన్ దారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు భానుగోపాల్ రాజు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.రాజంపేట నియోజకవర్గ పరిధిలోని ప్రతి ఒక్క గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు రాజంపేట టిడిపి ఇంచార్జ్ జగన్మోహన్ రాజు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు.వేసవిని దృష్టిలో ఉంచుకొని వీరబల్లి మండలంలోని గ్రామాలలో తాగునీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు ముందస్తు చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం వాండ్లపల్లి మాజీ సర్పంచ్ రామాంజనేయులు,తుమ్మల, రమేష్, రామచంద్ర, శ్రీనివాసులు సురేంద్ర,పవన్,రామ్మోహన్, టిడిపి మండల సీనియర్ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## గాంధీబజార్‌లో వ్యాపారస్థులతో శ్రీకాంత్ రెడ్డి ఆత్మీయంగా మమేకం

రాయచోటి మనం న్యూస్ జనవరి 31 అన్నమయ్య జిల్లా.

రాయచోటి పట్టణం గాంధీబజార్‌లోని వ్యాపారస్తులతో వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి శనివారం ఆత్మీయంగా మమేకమయ్యారు. ఈ సందర్భంగా ఆయన వ్యాపారస్తులను పేరుపేరునా ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను తెలుసుకున్నారు.వైఎస్ఆర్ సిపి మైనారిటీ సీనియర్ నాయకులు జమాల్ ఖాన్ ను కలసి ఆరోగ్య పరిస్థితులనడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వ్యాపారస్తులు మాట్లాడుతూ, శ్రీకాంత్ రెడ్డి కృషి ఫలితంగానే 2022 సంవత్సరంలో రాయచోటి జిల్లా కేంద్రంగా ఏర్పడిందని గుర్తు చేశారు. జిల్లా కేంద్రంగా మారిన తర్వాత పట్టణ విస్తరణతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి వేగంగా జరిగిందని తెలిపారు. వేలాది ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాలు రాయచోటి ప్రాంతంలో నివాసాలు ఏర్పాటు చేసుకున్నాయని, దాంతో వ్యాపార, సేవా రంగాలు విస్తృతంగా అభివృద్ధి చెందాయని పేర్కొన్నారు. యువతకు



ఉద్యోగ, ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరిగాయని తెలిపారు.అయితే, ఇటీవల రాజకీయ కారణాలతో జిల్లా కేంద్రాన్ని మార్పు చేయడం వల్ల రాయచోటి పట్టణం తీవ్రంగా నష్టపోయిందని వ్యాపారస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే నిర్ణయంతో వేలాది కుటుంబాల జీవనాధారం దెబ్బతిందని, వ్యాపారాలు పూర్తిగా మందగించి పట్టణ ఆర్థిక వ్యవస్థ క్షీణించిందని శ్రీకాంత్ రెడ్డి ఎదుట వారు వాపోయారు

## ప్రమాదవశాత్తు ట్రైన్ కిందపడి చేయికట్..

ముద్దనూరు, జనవరి, 31,(మనం న్యూస్)

ముద్దనూరు పాత రైల్వే స్టేషన్ సమీపంలో శనివారం వ్యక్తి రైలు నుంచి దిగుతుండగా ప్రమాదవశాత్తు ట్రైన్ కిందపడి చెయ్యి పూర్తిగా విరిగిపోయినట్లు స్థానికులు తెలిపారు. స్థానికులు హుటాహుటిన 108సిబ్బందికి సమాచారాన్ని చేరావేయగా సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని వ్యక్తి కి చికిత్స అందిస్తూ ప్రొద్దటూరు ప్రభుత్వం వైద్యశాలకు తరలించినట్లు పేర్కొన్నారు. గాయపడిన వ్యక్తి వివరాలు తెలియాల్సి ఉంది.




## భూమిలేని ప్రతి వ్యవసాయ కార్మిక కుటుంబానికి ప్రభుత్వ భూమి పంపిణీ చేయాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు : జి.చంద్రశేఖర్ డిమాండ్.పోరుమామిళ్ల (మనం న్యూస్)జనవరి 31: పోరుమామిళ్ల స్థానిక పెన్షనర్స్ క్లబ్ ఆవరణంలో, వ్యవసాయ కార్మిక సంఘం (ఏ.ఐ. ఏ.డబ్ల్యూ.యు.)., కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం(కె.వి.పి.ఎస్.) మండల కమిటీలు సంయుక్త ఆధ్వర్యంలో ఉపాధి హామీ చట్టం యధావిధిగా కొనసాగించాలని, భూమిలేని ప్రతి గ్రామీణ వ్యవసాయ కార్మికునికి ప్రభుత్వ భూమి పంపిణీ చేయాలని "భూ సదస్సు"ను వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఎన్.వీరయ్య అధ్యక్షతన జరిగింది. వ్యవసాయ కార్మిక సంఘం (ఏ.ఐ.ఏ.డబ్ల్యూ.యు.) జిల్లా ఉపాధ్యక్షులు జి.చంద్రశేఖర్ "భూ సదస్సు" కు వచ్చిన భూములులేని నిరుపేదలను ఉద్దేశించి మాట్లాడుతూ... సమాజ చివర అంచులకు నెట్టివేయబడిన, సమాజం తరతరాలుగా నిర్లక్ష్యం చేయబడిన వివక్ష ప్రజల కోసం



పాలక ప్రభుత్వాలు పనిచేయాలని వారు డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం (ఏ.ఐ.ఏ.డబ్ల్యూ.యు.) జిల్లా ప్రధాన కార్యదర్శి వి.అన్వేష్ మాట్లాడుతూ... ప్రతి మండలంలో నూటికి 50 శాతం ప్రజల కుటుంబాలకు భూమిలేదని, వ్యవసాయ కూలీలుగా శతాబ్దాలుగా జీవిస్తున్నా రాని, గ్రామీణ నిరుపేదలు కరువులు వచ్చినప్పుడు వలసలు పోతున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వ భూములు వ్యవసాయ కార్మికులకు, ప్రతి మండలంలోని గ్రామీణ నిరుపేదలకు భూ పంపిణీ చేస్తే వ్యవసాయమే జీవనాధారంగా జీవిస్తారని, వ్యవసాయ ఆహార ఉత్పత్తులు పెరుగుతాయని, గ్రామీణ పేదరికం తగ్గుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.దస్తగిరి రెడ్డి, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.భైరప్రసాద్, ఐద్వా మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.గౌస్యాబేగం, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కె.వి..పి.ఎస్.) జిల్లా ప్రధాన కార్యదర్శి బి.జకరయ్య, పోరుమాల మండలంలోని ఎనిమిది గ్రామాల భూమిలేని నిరుపేద ప్రజలు "భూ సదస్సు" లో పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ



పెనగలూరు (జనవరి 31), మనం న్యూస్:పెనగలూరు మండల పరిధిలోని ఉన్నటువంటి ఉన్నత పాఠశాలలో ఎస్ టి యు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గడ్డం ఆదినారాయణ రెడ్డి ఆర్థిక సహకారంతో పెనగలూరు మండల పరిధిలోని పెనగలూరు, నల్లపురెడ్డి పల్లి,కొండూరు, ఎన్. ఆర్. పురం ,నాయుడువారిపల్లి, చంద్రంపేట, కట్టావారిపల్లి ఉన్నత పాఠశాలలు మరియు కే.జీ.బీ.వీ పెనగలూరు పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఎస్ టి యు ఆంధ్ర రాష్ట్ర ఆధ్వర్యంలో, నిష్ణాతులైన ఉపాధ్యాయులచే తయారు చేయబడిన స్టడీ మెటీరియల్ ఉచితంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు అల్లం మహేశ్వర నాయుడు, కె.కృష్ణమూర్తి,ఐ.జి.బాబు,లేబాకు గోపాలకృష్ణ, బి.రమణయ్య ,పి. వెంకటసుబ్బయ్య, పిచ్చయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయ, విద్యా రంగ సమస్యలతో పాటు, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ కొరకు విద్యార్థుల అభివృద్ధి, సంక్షేమం కొరకు చిత్తశుద్ధితో కృషిచేస్తున్న ఎస్ టి యు నాయకుల కృషి అభినందనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా దాత ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ ఏడు మండలాల్లో పదో తరగతి పరీక్షల్లో 597 మార్కులు సాధించిన విద్యార్థులందరికీ, ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున నగదు బహుమతి ఇస్తానని ప్రకటించారు. రాష్ట్ర కార్యదర్శి అల్లం అశోక్ కుమార్ మాట్లాడుతూ, గడ్డం ఆదినారాయణ రెడ్డి సుమారు మూడు లక్షల రూపా యల వ్యయంతో తెప్పించిన స్టడీమెటీరియల్‌ను విద్యార్థులందరూ చక్కగా ఉపయోగించుకుని మంచి మార్కులు తెచ్చుకోవాలని, లక్ష రూపాయల బహుమతి సాధించేందుకు గట్టిగా కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా దాత ఆదినారాయణ రెడ్డి ని ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్రోపాధ్యా సంఘం రాష్ట్ర కార్యదర్శి అల్లం అశోక్ కుమార్,అన్నమయ్య జిల్లా పూర్వ అధ్యక్షుడు పిల్లి రామకృష్ణ, రాష్ట్ర కౌన్సిలర్లు జీ. శ్రీనివాసులు, యానాదయ్య, పూర్వ రాష్ట్ర కౌన్సిలర్ పీ. యల్లయ్య, కోడూరు రీజినల్ కన్వీనర్ రవిశంకర్ రెడ్డి, తిరుపతి జిల్లా నాయకులు రాఘవ రెడ్డి, శివారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సురేంద్ర, పెనగలూరు మండల అధ్యక్ష కార్యదర్శులు మల్లికార్జున, రాము, ఆర్థిక కార్యదర్శి శివప్రసాద్, నాయకులు జయ రామయ్య, శేషారెడ్డి, శ్రీనివాసులు, వేణుగోపాల రెడ్డి, బాదుషా, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ జూనియర్ కళాశాల మంచినీటి సమస్య పరిష్కారానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

### ప్రజా దర్బార్ లో ఇచ్చిన వినతి పత్రంపై వెంటనే స్పందన



వీరబల్లి,మనం న్యూస్ , జనవరి 31 కడప జిల్లా. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంచినీటి సమస్యతో విద్యార్థులకు ఇబ్బందికరంగా మారింది. ఈ పరిస్థితుల్లో వీరబల్లిలో రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు గారు నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఆ కళాశాల అధ్యాపకులు సమస్యపై వినతి పత్రం అందజేశారు. అందుకు ఆయన ఈ సమస్యను పరిష్కరిస్తామని వారికి తెలియజేశారు. జగన్ మోహన్ రాజు గారు హామీ ఇచ్చిన వరసటిరోజే మండల టిడిపి అధ్యక్షులు ఎం భానుగోపాల్ రాజు, వై రెడ్డప్ప రెడ్డి, వై సురేందర్ రెడ్డి లు ఎం పి డి ఓ జవహర్ బాబు తో కలిసి జూనియర్ కళాశాల వద్దకు వెళ్లి పక్కనే ఖాళీగా ఉన్న ఓవర్ హెడ్ ట్యాంకును పరిశీలించి ఆ ట్యాంకు కు నీటిని నింపడం ద్వారా మోటర్లు ,అదనంగా పైపులు ఏర్పాటు చేసి మంచినీటి సమస్యను పరిష్కరించడం జరుగుతుందని తెలియజేశారు. తద్వారా జూనియర్ కళాశాల లో నెలకొన్న మంచినీటి సమస్యకు పరిష్కారం దొరకనుంది. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల అధ్యాపకులు ,విద్యుత్, వాటర్ స్కీం కు సంబంధించిన సిబ్బంది పాల్గొన్నారు.

## కనుమలోపల్లి శనీశ్వరుడికి శని త్రయోదశి పూజలు



సిద్ధవటం జనవరి 31(మనం న్యూస్) : కడప చెన్నై జాతీయ రహదారి కనుమలోపల్లిలో వెలసిన శ్రీ మందగిరి శనీశ్వర స్వామి ఆలయంలో శని త్రయోదశి పురస్కరించుకొని శనివారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు స్వామివారికి గణపతి పూజ పుణ్యాహవచనం, తైలాభిషేకం అర్చన పూజలు నిర్వహించారు.జిల్లా నలుమూలల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామివారికి తైలాభిషేకం పూజలు నిర్వహించారు.శనీశ్వరుడికి పూజలు చేస్తే సకల దోషాలు తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం అందుకోసం భక్తులు భారీ ఎత్తున తరలివచ్చి స్వామివారికి తైలాభిషేకం పూజలు నిర్వహించారు.వేలాదిగా భక్తులు విచ్చేసి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారి ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కార్యక్రమంలో రాజంపేట ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఆదేశాల మేరకు రాజంపేట మండల ప్రధాన కార్యదర్శి గాదిరాజు వెంకట సుబ్బరాజు ఆకేపాడు పంచాయతీ శేషమాంబపురం కోపురాజు పల్లె లో పింఛన్ల కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో వృద్ధుల చిరునవ్వు చూసి ఆనందపడ్డారు